క్లుప్తంగా

చెరువులను నింపాలి



వరద నీటిని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : బస్వాపురం ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటితో చెరువులను నింపాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ అన్నారు. మంగళవారం బస్వాపురం రిజర్వాయర్ ద్వారా విడుదల చేసిన నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. రిజర్వాయర్ ద్వారా నీటిని చెరువులకు తరలించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు కృష్ణ, బలరాం, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

27న ఉగాది ఉత్సవాలు

భువనగిరి : మండల పరిధిలోని రాయగిరిలో గల సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో విశ్వావసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఈ నెల 27న ఉగాది ఉత్సవాలు నిర్వహించనున్నట్లు రచయితల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, బండారు జయశ్రీలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలకు జాతీయ ఉత్తమ సినిగేయ రచయిత పురస్కార గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, ఎంజీయూ మాజీ రిజిస్ట్రార్ కట్టా ముత్యంరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఉత్సవాల అనంతరం ఉగాది కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బస్సులు ఆపాలని రాస్తారోకో



వలిగొండ-తొర్రూరు హైవేపై రాస్తారోకో చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

అడ్డగూడూరు : అడ్డగూడూరు స్టేజీ వద్ద అన్ని బస్సులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ మాట్లాడుతూ బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పలపల్లి వంశీకుమార్, చెరుకు శివరాజు, రాకేష్, సంతోష్, ఎడ్ల ప్రేమ్ కుమార్, రాజు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల, బస్‌డిపో ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూరు : మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం కలెక్టర్ హనుమంతరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయనవెంట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్‌నేత, నాయకులు ఎర్రవల్లి నాగేశ్వరరావు, ఎడ్ల భగవంత్, బద్దుల చిట్టిబాబు పాల్గొన్నారు.

డీపీఓ విచారణ

రాజాపేట: మండలంలోని రఘునాథపురం గ్రామ ప ంచాయతీ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు ఎంబీ రికార్డు ప్రకారం డబ్బులు చెల్లించలేదంటూ మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రావణ్ ఇటీవల అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో డీపీఓ సునంద మంగళవారం రఘునాథపురం గ్రామంలో విచారణ చేపట్టారు. పంచాయతీ రికార్డులను పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. ఆమె వెంట డీఎల్పీఓ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ ఆకుల కిషన్ తదితరులు ఉన్నారు.

కుక్క దాడి.. మహిళకు తీవ్రగాయాలు

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో కుక్క దాడి చేయడంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని 9వ వార్డులో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. బీసీ కాలనీకి చెందిన చేరాల స్వరూప పట్టణంలోని తొమ్మిదవ వార్డు గాంధీనగర్‌లో పుప్పాల కృష్ణ ఇంటికి దుస్తులు ఉతికేందుకు వెళ్తుండగా వీధికుక్క ఆమెపై దాడి చేసింది. దీంతో ఆమె కాలుకు తీవ్ర గాయమైంది. ఆమెను వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స చేయించారు.

రుణమాఫీ చేయాలి

ఆలేరురూరల్ : అర్హులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, నిర్మల, కిష్టయ్య, లక్ష్మి, మల్లయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా పూర్ణ చందర్‌రాజు

ఆత్మకూరు(ఎం): తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పి. పూర్ణచందర్ రాజును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పి. నరసింహారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పూర్ణచందర్‌రాజు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాని తెలిపారు.

ఇరుకు గదులతో ఇబ్బందులు

- ఆత్మకూరు(ఎం) తహసీల్దార్ కార్యాలయంలో గదుల కొరత
- ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, ప్రజలు
- అదనపు గదులు నిర్మించాలని వేడుకోలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గదుల కొరత నెలకొంది. దీంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు ఇబ్బందికి గురవుతున్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని 2010లో ఏడు గదులతో భవనాన్ని నిర్మించారు. ఆ తరువాత దాతల సహకారంతో కార్యాలయం పైభాగన మరో అదనపు గదిని నిర్మించారు. అయితే ప్రస్తుతం ఈ కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఇద్దరు ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్ ఒకరు, సర్వేయర్, సహాయ గణాంక అధికారి, జూనియర్ అసిస్టెంట్ ఒకరు. ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు జూనియర్ అసిస్టెంట్‌లు, అటెండర్‌లు కలుపుకుని మొత్తం 25మంది విధులు నిర్వహిస్తున్నారు. సిబ్బందికి సరిపడా గదులు లేకపోవడం ఉన్న గదులు ఇరుకుగా ఉండడంతో విధి నిర్వహణలో ఉద్యోగులకు ఇబ్బందులు పడుతున్నారు.



ఇరుకు గదిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

తప్పని ఇబ్బందులు..

తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది అనుగుణంగా గదులు లేక ఉన్న గదుల్లోనే అన్ని సెక్షన్లను సర్దుబాటు చేశారు. సహాయ గణాంక అధికారి గదిలో జూనియర్ అసిస్టెంట్‌ను, సర్వేయర్ గదిలో ముగ్గురు జూనియర్ అసిస్టెంట్‌లను,డిప్యూటీ తహసీల్దార్ గదిలో సీనియర్ అసిస్టెంట్, ఒకే గదిలో ఇద్దరు ఆర్ఐలు విధులు నిర్వహిస్తున్నారు. కాగా, గతంలో కార్యాలయం పైభాగాన దాతల సహకారంతో అదనపు గదిని నిర్మించి అందులో రికార్డు సెక్షన్ ఏర్పాటు చేశారు. రికార్డు సెక్షన్ గదిని ధరణి కేంద్రంగా ఏర్పాటు చేశారు. ఈ భవనంలో గదులు ఇరుకుగా ఉండడంతో విధి నిర్వహణలో సిబ్బందికి ఇబ్బంది తప్పడం లేదు. సమావేశాల కోసం కూడా అనువైన హాల్ లేకపోవడంతో ఇరుకు గదిల్లోనే ఇబ్బందులు పడుతూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వారు అధికారులు, సిబ్బందితో నిలుబడే మాట్లాడాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిబ్బందికి అనుగుణంగా అదనపు గదులు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.



తహసీల్దార్ కార్యాలయం

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



కార్యాలయంలో గదుల సమస్య ఉంది. ఇటీవల సిబ్బంది పెరగడంతో ఇబ్బందులు తలెత్తుతున్నా యి. ప్రస్తుతం ఉన్న వాటిలోనే విధులు నిర్వహించాల్సి వస్తుంది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.

– వి. లావణ్య, తహసీల్దార్

ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతరావు

అడ్డగూడూరు : ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత పాటించేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణం కోసం మండలంలోని సర్వే నంబర్ 48లో గల స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ శంకరయ్య, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీఓ ప్రేమలత , ఆర్ఐలు ఉపేందర్ ,ఉమేష్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్

నిధులు కేటాయించాలి

భువనగిరిటౌన్ : వృత్తిదారుల సంక్షేమానికి నిధులు కేటాయించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలోని జ్యోతీబా పూలే విగ్రహం వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నర్సిహ, అధ్యక్షుడు దయ్యాల నర్సిహ, శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, కొండె శ్రీశైలం, జంగయ్య, మల్లేష్, నారి వెంకటేష్, నవీన్, దేవునూరి బాలయ్య, చలమందరాజు, జాన చంద్రయ్య, వెంకటేష్, జాన మల్లేష్ పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలో అధ్వానంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, పట్టణకార్యదర్శి దుబ్బాక జగన్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, నాయకులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, నరేశ్, లక్ష్మిపతి, రాజు, సోమయ్య, కిషోర్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దూడల భిక్షం

చౌటుప్పల్ రూరల్: ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దూడల భిక్షం ఆరోపించారు. మండలంలోని పెద్దకొండూరులో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తులను ఆర్డీఓ, తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన కూడా 400 రోజులు దాటిన కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. మునుగోడు నియోజకవర్గవ్యాప్తంగా ప్రజల నుంచి సంక్షేమ పథకాల దరఖాస్తులను తీసుకుని సీఎం రేవంత్‌రెడ్డిపై పోలీసు కేసు నమోదు చేయాలని పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్, కాయితి రమేష్, కాయితి యాదయ్య, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, పబ్బు వంశీ, దురక కృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్: మాట్లాడుతున్న దూడల భిక్షం

చౌటుప్పల్ : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం హామీలను అమలు చేసే వరకు బీజేపీ పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కైరంకొండ అశోక్, చినుకని మల్లేష్, కట్ట కృష్ణ, కదారి అయిలయ్య, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, బుడ్డ సురేష్, వంగాల రమాకాంత్, పగిళ్ల కిరణ్‌రెడ్డి, గోశిక నరహరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది హత్యను నిరసిస్తూ విధుల బహిష్కరణ

భువనగిరిటౌన్ : హైదరాబాద్ చంపాపేటకు చెందిన న్యాయవాది ఇజ్రాయెల్‌ను దారుణంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదిని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులందరూ ఐక్యంగా న్యాయవాదుల రక్షణ చట్టం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఐలు జిల్లా సహాయ కార్యదర్శి, బొల్లేపల్లి కుమార్, సీసా శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది జగన్మోహన్ రెడ్డి బొడ్డు కిషన్, సిద్ధి రాములు, విద్యాసాగర్, ఎండీ నేహాల్, ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది ఇజ్రాయెల్ హత్యను నిరసిస్తూ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాపోలు వేణు, తాడూరి పరమేష్, జిల్లా రమేష్, జక్కర్తి శేఖర్, అల్లి స్వాతి, ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, ఎస్ఆర్.భిక్షపతి, బాల్యం వెంకటాచలపతి, వాకిటి నరసింహారెడ్డి, రాధాకృష్ణ, పరమేష్, రవీందర్, వెంకటయ్య, ఎండి.ఖయ్యాంపాష, పిట్టల భరత్ తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

రామన్నపేట : హైదరాబాద్ చంపాపేటకు చెందిన న్యాయవాది ఇజ్రాయెల్‌ను కొందరు వ్యక్తులు దారుణంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన గడ్డం యాదగిరికి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ మజీద్ మాట్లాడుతూ న్యాయవాది ఇజ్రాయెల్ హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. విధులు బహిష్కరించిన వారిలో యాదగిరి స్వామి, యాపాల కృష్ణారెడ్డి, కంపాటి యాదగిరి, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హన్మంత్, డేవిడ్, పాల్వంచ జగతయ్య, నకిరేకంటి మొగులయ్య, దంతూరి సత్తయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, యాదాసు యాదయ్య, ఏళ్ల శ్రీశైలం, సంగిశెట్టి బాలరాజు, నోముల స్వామి, దినేష్, కూనూరు శ్రీనివాస్, జినుకల సాయి, నాతి రమేష్ పాల్గొన్నారు.



రామన్నపేట : విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

అభివృద్ధిపై పాలకులు దృష్టిసారించాలి

రామన్నపేట : గ్రామాల అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. సీపీఎం మండల సమగ్రాభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర మంగళవారం తుర్కపల్లి, సూరారం, బాచుప్పల్, పల్లివాడ గ్రామాల మీదుగా కొనసాగింది. ఆయా గ్రామల్లో ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్లను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలను పూర్తి చేయాలని, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు బోయిని ఆనంద్, గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, కందుల హన్మంత్, గొరిగె సోములు, బొడిగె రజిత, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము సమన్వయకర్తలు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్, తొల్పునూరి శ్రీనివాస్ ఆనవగంటి రవిందర్, మెట్టు శ్రవన్, గంటెపాక శివకుమార్, ఈర్లపల్లి ముత్యాలు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

యాదగిరిగుట్ట రూరల్ : వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని భారతీయ వడ్డెర సమాజ సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేష్ మౌర్య డిమాండ్ చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వడ్డెర కులస్తులను ప్రభుత్వం ఓటర్లుగానే గుర్తిస్తున్నాయన్నారు. వడ్డెరల కులస్తుల సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు చేసిన అన్యాయాలను దృష్టిలో ఉంచుకుని, వడ్డెర కులస్తులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, ప్రధాన కార్యదర్శి సంపంగి ప్రభాకర్, కోమ్మరాజుల శేఖర్, రూప మహేశ్వరి, నరేష్, రమేష్, రాజు, సురేష్, శ్రీను, మహేష్, స్వామి శ్రీశైలం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేష్ మౌర్య

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్యలు అన్నారు మంగళవారం హన్మాపురం గ్రామంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి ఎల్లయ్య, సహాయ కార్యదర్శి శ్రీను, నాయకులు దయ్యాల మల్లేష్, నాగరాజు, మధు, పాండు, సత్తయ్య, అంజయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు చింతల సుదర్శన్, చెరుకు లక్ష్మమ్మ, ఎస్‌కె.ఇబ్రహిం, యాదగిరి, చింతపల్లి నర్సిరెడ్డి, తీగుళ్ల మల్లయ్య, చెరుకు రమేష్, గరిసె శ్రీకాంత్, తీగుళ్ల శ్రీనివాస్, కోటయ్య, మధు పాల్గొన్నారు.



చౌటుప్పల్ రూరల్ : అసంపూర్తిగా ఉన్న రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. మంగళవారం మండలంలోని పల్లెర్ల గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు వంటిపెంటి గోపాల్‌రెడ్డి, నాయకులు గునెబోయిన స్వామి, నాయిని రాంరెడ్డి, సంగపాక స్వామి, నాయిని యాదిరెడ్డి, నవ్యశ్రీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని ఎంఈఓ ప్రభాకర్, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణకేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ పదవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ చెరుకు లింగస్వామి, ఉపాధ్యాయులు కళావతి, ధనలక్ష్మి, కుసుమాంజలి, స్పందన, సంతోష, స్వప్న, మేఘమాల, పావని, సంధ్యారాణి, అనురాధ, అచిత, కీర్తన, వెన్నెల, అంజలి, భానుచంద్రిక, ఐశ్వర్య, రమ్య, దీపన తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ముస్తాబు



శంభులింగేశ్వరస్వామి దేవాలయం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. నేటి నుంచి 30వ తేదీ వరకు ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ నెల 26న గణపతి నవగ్రహపూజ, వాస్తుపూజ, మండపారాధన, అభిషేకాలు, ముత్యాలమ్మ దేవతకు బోనం సమర్పణ తెల్లవారుజామున అగ్నిగుండాల మహోత్సవం, 27న రాత్రి స్వామివారి దివ్య క ల్యాణం అన్నప్రసాద వితరణ, 28న పార్వతీదేవి అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలు, 29న రథోత్సవం, దోపోత్సవం 30న పంచాంగ శ్రవణంతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ వనం సత్తయ్య తెలిపారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న పురోహితుడు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామ కృష్ణ దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాగిళ్ల రామచంద్రం, ప్రధానకార్యదర్శి ఊదరి శంకర్, ఎలక రాజు నాగరాజు, చింతల ప్రభాకర్‌రెడ్డి, కానుగు శేఖర్, కొసునం రాంరెడ్డి, బత్తుల శ్రీశైలం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, చిక్కా నరసింహ, బడుగు మాణిక్యం , బాల్యం వెంకటాచలపతి, ఉష్కాగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల వసూళ్ల పర్వం

యాదగిరిగుట్ట రూరల్: పట్టణంలో కాంగ్రెస్ నాయకుల వసూళ్ల పర్వం కొనసాగుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య విమర్శించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొబ్బరి బొండాల దుకాణం నుండి హోటల్లు పెట్రోల్ బంకుల దాకా కాంగ్రెస్ నాయకులకు ట్యాక్స్ చెల్లించాల్సి వస్తోందన్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను పీడిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, పాపట్ల నరహరి, సత్యనారాయణ, సయ్యద్ బాబా, చంద్రం, నరసింహారెడ్డి, రాజేష్, రాజు, చిరంజీవి, వెంకటేశం, శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గరుడ సేవ



గరుడ సేవలో పాల్గొన్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడిలో గల శ్రీ తిరుమలనాథ స్వామి వా రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రా త్రి గరుడ వాహన సేవను ఆలయ వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనరసింహ చార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో సుదర్శన నారసింహ హోమం చేశారు. స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామి వారికి ఆకు పూజ నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండలంలోని చిన్నడిశాల గ్రామానికి చెందిన అంబటి సైదులు ఇటీవల మృతి చెందాడు. పెద్దపడిశాలలో 2003- 04 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 75 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారి గణేష్, శాఖాపురం రమాదేవి, అంబటి ఆంజనేయులు, అంబటి రమేష్ నీలకంఠంపాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని పులిగిల్ల మధిర గోలిగూడెం గ్రామానికి చెందిన పిన్నింటి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు నక్కల మాధవ రెడ్డి రూ.10 వేలు, బుగ్గ మనోజ్ కుమార్ రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచి రాములు, కొంతం వెంకట్ రెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, పల్సం భాస్కర్, వాకిటి సంజీవరెడ్డి, జక్కడి చంద్రారెడ్డి, కొమ్మిడి వెంకట్ రెడ్డి, బుగ్గ పరంధామ, పర్వతం రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన రేషన్ డీలర్లు

భువనగిరి : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను మంగళవారం రేషన్ డీలర్లు కలిశారు. ఈ సందర్భంగా ఆయన సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు రాజయ్య, గౌరవ అధ్యక్షుడు మన్నె యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్,సంయుక్త కార్యదర్శి రమేష్, మహేష్ ఉన్నారు.

డీసీపీకి వినతి

భువనగిరి : పట్టణంలో పెరుగుతున్న శబ్ద కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని శబ్ద కాలుష్యం ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం డీసీపీ ఆక్షాంశ్ యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ మాట్లాడారు. పట్టణ శివారులోని శ్రీ రేణుకాఎల్లమ్మ దేవాలయం నుంచి వెన్నెల కళాశాల వరకు బారీ కేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో పార్టీ పట్టణకార్యదర్శి రమేష్, అభిలాష్, దాసరి లక్ష్మయ్య, పెంటయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

27న సంత వేలం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వావిళ్లపల్లి గ్రామంలో ప్రతి శనివారం నిర్వహించే వారాంతపు సంతకు ఈ నెల 27న వేలం పాట నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి వెంకటేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.10వేలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రం నుంచి వలిగొండ, చౌటుప్పల్ మీదుగా ఎల్బీనగర్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని మోత్కూరు వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోచం సోమయ్య కోరారు. మంగళవారం తొర్రూర్ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఈ నెల 28న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరిలో దాసరి లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు బోలగాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, బీరకాయల మల్లేష్, ఒసామల శోభన్ బాబు, లింగయ్య, మల్లేష్, సంజీవ, జహంగీర్, బాలరాజు, సందయ్య, యాదగిరి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలో మంగళవారం ఐసీడీఎస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సీఈఓ కరుణాకర్, హెచ్ఎం మాలతి, అంగన్‌వాడి టీచర్ మంగమ్మ, ఆరోగ్య సిబ్బంది వాణి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ భాస్కర్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు, బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకురావాలన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమణి, పంచాయతీ కార్యదర్శి కొండమడుగు శ్రీనివాస్, తోట రాణి, గ్రామస్తులు తోట శ్రీనివాస్, గొడిసె నాగభూషణం గౌడ్, ఆకుల అంజయ్య, కట్ట మధు, తొట్ల భరత్, గ్యార శంకరయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.